మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
15 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయం

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క

- మంత్రిశ్రీధర్ బాబు మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయీ దయానంద్

**సత్తుపల్లి అక్టోబర్ 14 మీ వార్త టౌన్ రిపోర్టర్ :**

సత్తుపల్లి సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన మాటకు అనుగుణంగా ఆమె ఈ అంశాలను శాసనసభలో ప్రస్తావించడంతో పాటు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని

**సింగరేణి కార్మికులకు ప్రకటించిన కీలక ప్రయోజనాలు**

లాభాల వాటా: సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా కింద రూ.1,754 కోట్ల పంపిణీ, ఒక్కో కార్మికుడికి సగటున సుమారు రూ.1,53,912/- లక్షలు దసరా పండుగ బోనస్ ఇస్తున్నారు అని పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు బోనస్ కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 ప్రత్యేక ఆర్థిక ప్రయోజనం అందించనున్నట్లు తెలిపారు.

సొంత ఇంటి కల ప్రతి కార్మిక కుటుంబానికి ఇంటి స్థలం కల్పించాలన్న డిమాండ్‌పై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.





పన్ను మినహాయింపు అధికారులకు వర్తించే పెర్క్విజిట్స్ పన్ను మినహాయింపు సౌకర్యాన్ని కార్మికులకు కూడా వర్తింపజేసే అంశంపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

మారుపేర్ల సమస్య పరిష్కారం ఏళ్ల తరబడి కార్మికులను ఇబ్బంది పెడుతున్న మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

డిస్మిస్ అయిన కార్మికులకు ఉపశమనం: ఉద్యోగాల నుంచి తొలగించబడిన కార్మికులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఆూ) ద్వారా తిరిగి ఉద్యోగంలోకి వచ్చే అవకాశం కల్పించే అంశంపై చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలు పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల నియామక పత్రాలను 15 రోజుల్లో పంపిణీ చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

వైద్య సేవల మెరుగుదల కార్మికులను ఇతర ప్రాంతాలకు తిప్పకుండా ఏరియా ఆసుపత్రుల్లోనే మెడికల్ ఇన్‌వాలిడేషన్ ప్రక్రియ నిర్వహించేలా, ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ స్థాయికి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

క్వార్టర్లు, కాలనీల అభివృద్ధి: డి-టైప్ క్వార్టర్ల ఆధునీకరణతో పాటు నెహ్రూ హౌసింగ్ కాలనీ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

**కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు**

సింగరేణి కార్మికుల సమస్యలను కేవలం సభలో ప్రస్తావించడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారం కోసంకార్మికుల చెమట బొట్టుకు తగిన విలువ లభించేలా, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేలా, భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సింగరేణి కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు.

# యువతలో పెరిగిన భక్తి భావం హిందూ సమాజానికి ఆదర్శం

**కొత్తగూడెం అక్టోబర్ 14, ఆర్ సి :**

రిపోర్టర్ బై తూముల శ్రీనివాస్ కొత్తగూడెం ఆర్ సి నేటి సమాజంలో యువతరంలో విద్యాభ్యాసంతో పాటు భక్తి భావన సంతరించుకోవడం అభినందనీయం, ఎప్పుడైతే పిల్లల్లో భక్తి భావన నెలకొని ఉంటుందో ఆ పిల్లల్లో మానవత్వం పరిమళింపు పెదగల్లుతూ ఉంటుంది, దైవం పై ఆరాధన పెరిగి కుటుంబాన్ని సమాజాన్ని ప్రేమించే తత్వం నిగూఢమై ఉంటుంది, వినాయక చవితి సందర్భంగా గణపతిమాలలు ధరిస్తూ యువత మొత్తం భక్తిశ్రద్ధలతో 11 రోజులు దీక్ష దక్షకులుగా నిలిచి ఆ గణనాథుని గంగమ్మ తల్లి గుడిలో నిమజ్జనం చేసిన కొద్ది రోజులకే మహాలయ అమావాస్య బతుకమ్మ పండుగ మొదలు కావడం అమావాస్య తెల్లారి కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభం కావడం ఈ ఉత్సవాలను భక్తి భావనతో పల్లె నుండి ఢిల్లీ దాకా భారతదేశమంతటా ఘనంగా అమ్మవారి విగ్రహాలను పెట్టి ఊరు ఊరు వాడ వాడలా అమ్మవారి మాలలు ధరించి, దూప, దీప, నైవేద్యాలతో అమ్మవారిని 11 రోజులు ఆరాధించి అనంతరం దుర్గమ్మ తల్లిని గంగమ్మ తల్లి ఒడిలో నిమజ్జనం చేయడం తో దసరా పండుగ ముగిస్తుంది, అనంతరం కార్తిక మాసం లో హరిహర సుత అయ్యప్ప స్వామి దీక్ష మాలలు ధరించి 41 రోజు కఠిన కఠోర దీక్షలు చేసి శబరిమల యాత్ర చేరుకొని పదినిమిది మెట్ల ఎక్కి పరవశం పొందిన భక్తులు దైవదీక్షకులుగా కీర్తించబడతారు, ఇది హిందూ సమాజానికి ఎంతో కీర్తి ప్రతిష్టను తెచ్చి పెట్టిన దీక్షలు భారతదేశం కోట్లాదిమంది భక్తులు కొలుస్తూ ఉంటారు, దీక్షలు చేసే స్వాములను ఆశీర్వదిద్దాం అభినందనలు తెలియజేద్దాం,



# ప్రమాదానికి గురైన యూనియన్ సభ్యుడికి ఆర్థిక సహాయం.

- మానవత్వాన్ని చాటుకున్న ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులు.

**ఖమ్మం, అక్టోబర్ 14,మీ వార్త ప్రతినిధి :**

ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యుడు రామ్మూర్తికి యాక్సిడెంట్ అయి హాస్పటల్లో జాయిన్ అవ్వటం జరిగినది. ఆ వార్త తెలుసుకున్న యూనియన్ సభ్యులు యూనియన్ తరపున నుంచి 5000 రూపాయలు యూనియన్ ఉపాధ్యక్షుడు పాషా మంచి మనసుతోటి ఆర్థిక సహాయం అందించారు.ఎప్పుడు ఎవరికి ఇబ్బంది ఉన్నా సాయం చేసే వ్యక్తి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి పాషా వ్యక్తిగతంగా 5000 రూపాయలు రామ్మూర్తి ఫ్యామిలీకి ఇవ్వడం జరిగినది. ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులకు ఎవరికి ఏ సమస్య వచ్చినా యూనియన్



యూనియన్ తరపు నుంచి యూనియన్ సభ్యులు యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుంది. రామ్మూర్తి కుటుంబ సభ్యులకి యూనియన్ సభ్యులు మేమున్నామని మనోధైర్యం అనేది ఇచ్చారు. హాస్పటల్లో రామ్మూర్తికి అన్నవిధాలుగా తోడు ఉంటానని డాక్టర్ తోటి ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రామ్మూర్తి కుటుంబ సభ్యులకి మనోధైర్యం ఇవ్వడం జరిగినది. రామ్మూర్తికి యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటదని రామ్మూర్తికి అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలోయూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు నరేంద్ర, మరో సలహాదారులు వెంపటే వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, ప్రెసిడెంట్ కిషన్, వైస్ ప్రెసిడెంట్ పాషా, మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం, మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, ట్రెజరర్ సైదులు, సెక్రటరీ జానీ, జాయింట్ సెక్రటరీ నరసరావు, మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు, ఈసీ నెంబర్స్ వెంకటేష్, ఫయాజ్,వడ్లకొండ శీను,అంజి, శ్రీకాంత్, స్వామి, కాజా సీతారామరావును హాస్పటల్లో పరామర్శించడం జరిగినది.

# కారేపల్లిలో దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం





-అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**కారేపల్లి,అక్టోబర్ 14: మీ వార్త ప్రతినిధి:**

సింగరేణి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం మహా అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో ముస్తాబు చేయగా,భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లోనూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఆయా మండపాల్లో అమ్మవారిని వివిధ అలంకరణలతో అలంకరించి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దీంతో మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. దుర్గామాత మండపాల వద్ద భక్తుల సందడి కనిపించింది.

## బిజెపి పార్టీ. ఓబీసీ. మోర్చా మండల అధ్యక్షులు గా పిట్టల సూరిబాబు

**నేలకొండపల్లి అక్టోబర్ 14 మీ వార్త ఆర్ సి :**



నేలకొండపల్లి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భైరవునిపల్లి గ్రామంలో జరిగింది. ఈ సమావేశం లో బీజేపీ నేలకొండపల్లి ఓబీసీ మండల అధ్యక్షులు గా పిట్టల సూరిబాబు ను ఎన్నుకోన్ని నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పార్టీ నియమ నింబంధనలకు కట్టు బడి ఉండాలని సూచించారు, నరేంద్రమోదీ గారి పాలన గురించి, కెంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు, దీజ లకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు,అంతేకాక రజక సామజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ శ్రీ బ్రజ్ మోహన్ రాయ్ గారు ఒడిశా కొత్త గవర్నర్గా నియమితులు కావడం నిజంగా సంతోషించదగ్గ మరియు గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమం లో ాదీజ మోర్చా జిల్లా కార్యదర్శి లింగనబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ దేవస్థానం కు దాత చే బీరువా కూలర్ వితరణ

**కారేపల్లి అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి :**



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ తల్లి దేవస్థానం కు బుధవారం ఇనుప బీరువా కూలర్ ను దాత దంపతులు వితరణగా ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు ఈవో వెంకటయ్య లకు అందజేశారు. మహబూబాబాద్ జిల్లా పెద గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన దంపతులు తూర్పాటి ఏకాంబరం మమత ఎయిర్ కూలర్ ఇనుప బీరువాతో పాటు 5050 రూపాయల నగదును అప్పగించారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో తమ వంతు సహకారాన్ని అందజేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది పరస లలిత సాయి పగడాల మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలి

- పంచాయతీ రికార్డులు అప్డేట్ చేసుకోని ఉండాలి
- ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్

**కారేపల్లి అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి:**




గ్రామపంచాయతీలో చేపట్టే ప్రతి పని కి సంబంధించి నిబంధనలు కనుగుణంగా ఉండాలని గ్రామసభ తీర్మానం ప్రకారం నిర్వహించాలని ఎంపీ ఓ ఎం రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలంరావోజీ తండా గ్రామపంచాయతీ రికార్డులు, బుధవారం పరిశీలించారు. జరిగింది . రికార్డులు అన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని, (జిల్లా అధికారుల తనిఖీలు కూడా ఉంటాయని) ఆదేశించారు. ప్రస్తుతం,ఉన్న నిధుల ప్రకారం, చేసే పనులు జిపిడిపి ప్లాన్, ప్రకారం గ్రామసభ ఆమోదం, నిబంధనల ప్రకారం గుర్తించుకొని, తీర్మానం చేసుకొని, పనులు పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి బాలు నాయక్,పంచాయతీ కార్యదర్శి, కొండపల్లి అనిల్ కుమార్ ఎంపీడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేదించిన పోలీస్

**కరకగూడెం అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి:**



తేదీ 12 10 2026న కలువల నాగారం కు చెందిన బాధావత్ విజయ అనే మహిళ కరకగూడెం పోలీస్ స్టేషన్కు వచ్చి తన కొడుకు అయినా బాధావత రవిచంద్ర ని కరక గూడెంకి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తి ఆర్థిక లావాదేవీలను దృష్టిలో పెట్టుకొని కలువల నాగారం గ్రామం శివారులో చంపి వేసినాడని దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దానిపై కేసు నమోదు చేసుకుని పరిశోధన ప్రారంభించడమైనది.

పరిశోధనలో మృతుడు అయిన బాదావత్ రవిచంద్ర ముద్దాయి ఇమ్రాన్ కు 80000 అప్పు ఇవ్వడం జరిగింది ఇట్టి బాకీ విషయంపై ఇద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ది 11. 10.26న రాత్రి 9:30 గంటల ప్రాంతంలో పథకం ప్రకారం ముద్దాయి ఇమ్రాన్ మృతుడు అయినా రవిచంద్ర ను మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని కలువల నాగారం గ్రామ శివారులోకి తీసుకొచ్చి అతనిపై దాడి చేసి మెడపై బెల్టుతో గొంతు బిగించి చంపి వేసినాడు.

ఈరోజు అనగా తేదీ 14 10 2026న ముద్దాయి ఇమ్రాన్ ను అతని ఇంటి వద్ద అరెస్టు చేసి అతను ఇట్టి హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను అదేవిధంగా రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అరెస్టు చేసిన ముద్దాయిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరిగింది. కేసు పరిశోధనలో ఉన్నది.

## కన్నెగంటి వెంకటయ్య కు ప్రతిష్టాత్మక దాశరథీ సినారె గజల్ కవి పురస్కారం ప్రదానం.

**ఖమ్మం , అక్టోబర్ 14, మీ వార్త ప్రతినిధి :**



తెలుగు సాహిత్య ప్రక్రియలో విశిష్టమైన గజల్ ప్రక్రియ లో రచనా ,గాన కళలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రముఖ సాహితీవేత్త , గాయకుడు, ప్రధానోపాధ్యాయుడు కన్నెగంటి వెంకటయ్యకు ప్రతిష్టాత్మకమైన దాశరథీ సినారె గజల్ కవి పురస్కారం లభించింది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ గాయకుడు మాస్ట్రో డా. గజల్ శ్రీనివాస్ 50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం మహోత్సవం బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పరిషత్ రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్, భారతీయ విద్యా భవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా వేదిక పై కన్నెగంటి వెంకటయ్య కు, డాక్టర్ గజల్ శ్రీనివాస్, విల్సన్ శరత్ చంద్ర చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, విశిష్ట పురస్కార జ్ఞాపికను అందజేశారు. తెలుగు గజల్ వైభవాన్ని నలుదిశలా చాటిచెప్పే దిశగా ఆయన చేసిన సాహిత్య కృషిని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు.తెలుగు గజల్ దిగ్గజాలు కి. శే సి. నారాయణరెడ్డి సినారె, దాశరథి వంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్న తన సాహితీ ప్రయాణం లో ఈ పురస్కారం తెలుగు గజల్ రచన పట్ల బాధ్యతను మరింతగా పెంచిందనీ కన్నెగంటి వెంకటయ్య తెలిపారు. ఈ గౌరవాన్ని అందించిన డా. గజల్ శ్రీనివాస్ కి, గజల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు.

## బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల దినోత్సవ వేడుకలు.





**ఖమ్మం, అక్టోబర్ 14, మీ వార్త ప్రతినిధి :**

జిల్లా సంక్షేమ అధికారి పాలేటి ప్రమీలా ఆధ్వర్యంలో, బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని బాలల సదనంలో బాలికలతో కలిసి అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ శ్రీజా, ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మానస పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలతో కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత, సమాన అవకాశాలు మరియు సాధికారతపై అవగాహన కల్పించారు. బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని, బాలికల పట్ల వివక్షను తొలగించి, వారికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని అధికారులు సూచించారు.బాలికల సంరక్షణ, విద్య, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, బాల్యవివాహాలను అరికట్టి ప్రతి బాలికకు ఉజ్వల భవిష్యత్తును అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ భారతి, సి డబ్ల్యూ సి సభ్యులు, బాలల సంరక్షణ అధికారి విష్ణు వందన, ఈఓ కళ్యాణి , బాలల సదనం సూపరింటెండెంట్ నవ్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి. సమ్రీన్, జెండర్ స్పెషలిస్టులు పి. ప్రమీలా, ఆర్. వాసంతి, కె. సతీష్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కామినేని బాబు గారు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీ 459 మొక్కజొన్న విత్తనాలతో అధిక దిగుబడులు.



- తక్కువ వర్షపాత పరిస్థితుల్లోనూ మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఎల్ఎస్ఆర్ సీడ్స్ ప్రతినిధులు.

**ఖమ్మంఅక్టోబర్ 14, మీ వార్త ప్రతినిధి :**

ఎల్ఎస్ఆర్ సీడ్స్ సంస్థకు చెందిన ఎస్‌బీ 459 మొక్కజొన్న విత్తనాలు వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ రైతులకు మెరుగైన దిగుబడులు అందించగలవని ఆ సంస్థ రీజినల్ బ్రాంచ్ మేనేజర్ వి. రమణారెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామంలో రైతు శంకర్ పొలంలో సాగు చేస్తున్న ఎస్‌బీ 459 మొక్కజొన్న పంటను పరిశీలిస్తూ బుధవారం రైతు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, ఈ వంగడం తక్కువ వర్షపాతం పరిస్థితుల్లోనూ పంట దిగుబడికి అనుకూలంగా ఉంటుందని వివరించారు.ఈ రకం మొక్కజొన్న తక్కువ పంటకాలంలోనే చేతికి వచ్చే అవకాశం ఉండటంతో పాటు, కొన్ని రకాల పురుగులను తట్టుకునే లక్షణాలు కలిగి ఉందని తెలిపారు. దీంతో రైతులకు క్రిమిసంహారక మందుల ఖర్చులు తగ్గే అవకాశం ఉందన్నారు. అలాగే మొక్కజొన్న కంకుల వలుచుట సులభంగా ఉండటం వల్ల కూలీల ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు.త్వరగా పంట చేతికి రావడం వల్ల తదుపరి పంట సాగుకు అవకాశం కలుగుతుందని వివరించారు. రైతులు తమ ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, సాగునీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని తగిన విత్తన రకాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మంజునాథ ట్రేడర్స్‌కు చెందిన వి. కుమార్ గౌడ్, కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్ గౌడ్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# తాలిపేరు వాగులో విషాదం స్నానానికి వెళ్లి 16 ఏళ్ల యువకుడు మృతి

- తేగడ బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృత్యువాత.. గొల్లకట్టలో విషాదఛాయలు

**చర్ల, అక్టోబర్ 14 (మీ వార్తా ప్రతినిధి):**



స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు తాలిపేరు వాగులో మునిగి మృతి చెందిన విషాద ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తేగడ బ్రిడ్జి వద్ద బుధవారం చోటుచేసుకుంది. అప్పటివరకు స్నేహితులతోనో, కుటుంబ సభ్యులతోనో ఆనందంగా గడపాల్సిన వయసులో యువకుడు మృత్యువాత పడటంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనతో గొల్లకట్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వివరాల్లోకి వెళ్లగా .. చర్ల మండలం గొల్లకట్ట గ్రామానికి చెందిన దగ్గుపల్లి వెంకటేశ్వర్లు (16) స్నానం చేసేందుకు తేగడ బ్రిడ్జి సమీపంలోని తాలిపేరు వాగు వద్దకు వెళ్లాడు. వాగులో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఈ ఘటనతో అక్కడి పరిసరాల్లో ఆందోళన నెలకొంది. యువకుడు నీటిలో గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న చర్ల ఎస్సై నర్సిరెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించిన ఆయన, యువకుడి ఆచూకీ కోసం ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటి తర్వాత వెంకటేశ్వర్లు మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. అప్పటివరకు యువకుడు ప్రాణాలతో బయటపడతాడని ఆశించిన కుటుంబ సభ్యులు, స్థానికులు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.

అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

చిన్న వయసులోనే యువకుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడన్న వార్త తెలియడంతో గొల్లకట్ట గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. తాలిపేరు వాగు వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కలచివేసింది.

# జాతరకు ముస్తాబవుతున్న కోట మైసమ్మ దేవాలయం

- నవరాత్రులు ప్రారంభం
- 20వ తేదీ నుండి జాతర ప్రారంభం
- జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చైర్మన్

**కారేపల్లి అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి :**







సింగరేణి మండలం ఉసిరిరాయల పల్లి పంచాయతీలో గల కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోటమైసమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా జాతర జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర మరికొద్దిరోజుల్లో భక్తులను కనువిందు చేయనుంది. కొలిచినవారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగంణంలో ఈనెల 11వ తేదీ ఆదివారం నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంబమయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు కోటమైనమ్మ అమ్మవారి జాతర అక్టోబర్ 20వ తేదీ విజయదశమి నాడు ప్రారంభమై అక్టోబర్ 26వరకు ఆరు రోజులపాటు నిర్విరామంగా కొనసాగుతుంది అయితే ఆలయకమిటీవారు ఆరు రోజులకు సంబంధించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. జాతరలో పాల్గొనే భక్తులకు అమ్మవారి దర్శనం సౌకర్యవంతంగా కల్పించడంతోపాటు, అవసరమైన ఏర్పాట్లు చేయడం కీలకం కానుంది. ఇతర జిల్లాల సమీప గ్రామాల నుండి ఈ జాతరకు లక్షమందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనపూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబసమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. ఆలరింపచేయనున్న వినోదం జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా పెద్దలకు ప్రత్యేకవినోద వాతావరణం నెలకొంటుంది జాతర కు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీ ట్రైన్, బ్రేక్ డాన్స్, కో లంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునేవిధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాట్లు పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదేవిదంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖమౌలిక వసతులు కల్పిస్తున్నారు అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్రాగునీరు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారుసింగరేణి సీఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపి లు జాతర జరిగే శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ పరిసరాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ కు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వెంకటయ్య లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో జాతర విజయవంతానికి కృషి చేస్తున్నట్లుతెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.





- ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనుల్లో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం.
- వైరా రిజర్వాయర్‌కు వెళ్లే రహదారి, పర్యాటక అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- వైరా పట్టణంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించిన కలెక్టర్.

**ఖమ్మం, అక్టోబర్- 14, మీ వార్త ప్రతినిధి :**

వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురలీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వైరా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యాన్ని నివారించి, నిర్దేశిత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రింగ్ రోడ్డు సెంట్రల్ నుంచి వైరా రిజర్వాయర్‌కు వెళ్లే రహదారిని కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ గుట్టపై పర్యాటక అభివృద్ధికి, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో పనులకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా రహదారి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ భవనాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పాలక వర్గం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గడువులోగా పూర్తి చేయాలి.

- సర్వే నిర్వహించే తేదీ, సమయాన్ని రైతులకు ముందుగానే తెలియజేయాలి.
- రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలి.
- లచ్చగూడెం రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్.

**ఖమ్మం, అక్టోబర్- 14,మీ వార్త ప్రతినిధి :**

జిల్లాలో చేపడుతున్న రీసర్వే పనులను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం లచ్చగూడెం రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

రీసర్వే ప్రక్రియ పురోగతిని సమీక్షించి, సర్వే పనులు సక్రమంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో సంబంధిత భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, రికార్డుల ప్రకారం సర్వే పనులు చేపట్టాలని తెలిపారు.రీసర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి సంబంధిత రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని, తద్వారా భూముల హద్దులు, ఇతర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.




రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని, సర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని సూచించారు. రీసర్వేకు సంబంధించిన పనులను సమన్వయంతో నిర్వహిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.రీసర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత కాలపరిమితిలో సర్వే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దార్ కరుణశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడిన కార్మికులు





- కార్మికుల పట్ల అవలంభి స్తున్న సవతి తల్లి ప్రేమను పాలక ప్రభుత్వాలు విడనాడాలి
- ఎన్నికల నాటి వాగ్దానాలు అమలు చేయాలి
- జిల్లా నాయకురాలు పి. రమ్య, మండల కన్వీనర్ బాదావత్ శ్రీను
- సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కు అందజేసిన మహిళా కార్మికులు

**కామేపల్లి, అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి :**

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకురాలు పి. రమ్య,మండల కన్వీనర్ బాదావత్ శ్రీను మాట్లాడు తూ రాష్ట్రం లో అనేక రంగాలలో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళలకు ఈ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే ఎంతో గౌరవం దక్కు తుందని చెప్పిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విషయం లో కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయ ని ఆరోపించారు.ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న అంగన్వాడి,ఆశలు, మధ్యాహ్న భోజన వర్కర్ లు,కార్మికులు అనేక మంది మహిళలు ప్రభుత్వ విభాగా లలో పనిచేస్తున్నారని అన్నారు.కానీ వారికి ఇచ్చే గౌరవ వేతనం పేరుతో అనేక సంవత్సరాల నుండి వెట్టి చాకిరి చేయించుకుంటు న్నారని అన్నారు.ఇప్పటికై నా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని వారికి కనీస వేత నం 26 వేల రూపాయలు ఇవ్వాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని,వారిని ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.వారికి ఇచ్చే యూనిఫామ్ లు క్వాలిటీవి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొర్ర నీలా,చీమల పుష్ప, మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం మండల నాయకురాలు బానోత్ అరుణ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ప్రమీల, అహల్య,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్తి రామారావు,కొత్తపల్లి ఉపేందర్,కోశాధికారి రాయల వీరభద్రం, గుగులోత్ మంగీలాల్, సుమతి,నిర్మల,స్వరూప, కళ్యాణి,జ్యోతి,రావూరి లక్ష్మి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీవో ధరావత్ సోం లా ల్ నాయక్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అం దజేశారు.

# దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు

**దమ్మపేట అక్టోబర్ 14 మీ వార్తా ఆర్సి వనమాల శ్రీనివాసరావు:**

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ మహిళలు, గ్రామ ప్రజలు పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,



సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పేలా వేడుకలు సందడిగా సాగాయి.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు దమ్మపేట గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి--రాంబాబు, మందలపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు గుత్తి ఉష, పగడాల పద్మావతి, జయ, వనమాల వసంతమాల, డి ఏ వి స్కూల్ విద్యార్థిని వనమాల యువతేశ్వరి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని స్కూల్ యొక్క



ప్రత్యేకతను సాటి చెప్పే విధంగా ప్రదర్శన చేయడం జరిగింది. మిగిలిన ప్రాంతాల విద్యార్థులు కూడా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, మహిళల గౌరవానికి, ప్రకృతిపై మనకున్న ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు.

# ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర..

## రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోపై హరీశ్‌రావు సీరియస్

**హైదరాబాద్** : ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర అని ప్రశ్నించారు. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాత మరింత ఇబ్బందుల్లో పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు.. రేపు రైతు డిస్కం తో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు..ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని తెలిపారు.



పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని అన్నారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎవీబొూదీ, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుందని నిలదీశారు. 6,15,651 వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని.. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో థర్మల్ 25%, సోలార్ 58%, హైడల్ మొత్తంగా 100% రైతు డిస్కమ్ కు కేటాయించారని అన్నారు. పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదని చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. 2325 వీఔ హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా అని నిలదీశారు.

## చిన్నవ్యాపారస్తులను రౌడీ మూకలు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- వ్యాపారస్తులుగంజాయి,మారకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చూసుకోవాలి
- చట్టాన్ని గౌరవిస్తే చట్టం అండగా నిలుస్తుంది
- టూ టౌన్ సిఐ యాసిన్




కొత్తగూడెం టూ టౌన్ సిఐ గా యాసీన్ గారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామవరం చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు వ్యాపారస్తులు టూ టౌన్ సిఐ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూల మాలాంకృతుల్ని చేసి ఘన స్వాగతం పలికారు, ఇటీవల చిన్న వ్యాపారస్తులపైన చిన్నాచిత రౌడీ మూకలు తయారై మద్యపానం గంజాయి సేవించి వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్న విషయం సిఐ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది, అందుకు వారు స్పందిస్తూ ఎప్పుడు ఏ క్షణాన రౌడీ మూకలు వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టినా తనకు వెంటనే సమాచారం అందిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు, చట్టానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వ్యాపారస్తులు హామీ ఇస్తూ సిఐ గారికి అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమంలో చిన్న వ్యాపారస్తుల అధ్యక్షులు అనంత వెంకటరమణ, కార్యదర్శి తూముల శ్రీనివాస్, బాలా నెట్ రంజిత్, మధు, హరినాథ్, మార్కండేయ సత్యనారాయణ, హుస్సేన్, అబ్దుల్, వెంకన్న, రాజేష్, రవి, రాంజీ, సలీం, శ్రీరామ్ నరేష్ కుమార్, ఖాదర్ బాబా, శ్రీనివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామవరం ప్రజలకు జీవో 76 ద్వారా పట్టాలు ఇవ్వాలి

- రామవరంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలి
- కొత్తగూడెం మేయర్ గణేష్కిమెమోరాండం
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె,ఫహీమ్ దాదా




**కొత్తగూడెం అక్టోబర్ 14 మీ వార్త ఆర్ సి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేద ప్రజలకు జీవో 76 ద్వారా ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రామవరం ప్రాంతంలో నివసిస్తున్న అనేక కుటుంబాలు తమ కష్టార్జిత డబ్బుతో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాయి. అయినప్పటికీ, తమ ఇళ్లకు చట్టబద్ధమైన హక్కు పత్రాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నానీ ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇంటి స్థలంపై హక్కు కల్పించడం ప్రభుత్వ బాధ్యతనీ ఫహీమ్ దాదా అన్నారు కావున ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ అధికారులు రామవరం ప్రాంతంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న అర్హులైన ప్రతి కుటుంబం వివరాలను సేకరించాలి. ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు, నివాస వివరాలతో కూడిన జాబితాను రూపొందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ GO76 నిబంధనల ప్రకారం పట్టాలు మంజూరు చేయాలి. పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు హక్కులు కల్పించి, వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, పట్టాల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణిలో మేయర్ గణేష్ గారికి మెమోరాండం ద్వారా ఫహీమ్ దాదా కోరారు

ఈ కార్యక్రమంలో ఎస్ కె,ఖయ్యూం,హనీఫ్,రవి,చిన్న,అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**కామేపల్లి, అక్టోబర్ 14 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం పండి తాపురం గ్రామంలో గురువా రం క్యాన్సర్ స్క్రీనింగ్ శిబి రం నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు బుధవారం తెలిపా రు.ముత్యాల లాలయ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ స్క్రీనింగ్ ఉచిత శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రారంభ దశలోనే క్యాన్సర్ ను గుర్తించి జీవి తాన్ని కాపాడుకోవాలని కోరారు.ముందస్తు గుర్తింపు సరైన చికిత్స అన్నారు.

మంచి ఆరోగ్యం మెరుగైన జీవితం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఉదయం 8:30 నుండి సాయంత్రం 5 గంట ల వరకు కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముత్యాల రామయ్య విమలాదేవి సహాయంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ కు చెందిన గూడూరు సత్యనారాయణ తెలిపారు.

వివరాలకు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ ఫోన్ నెంబర్ 9866519554 ను సంప్రదించాలని వారు కోరారు.

# ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్.. బీసీసీఐ రెండు కండిషన్లు

- ఆటగాళ్ల ఎంపికలో వయసు కంటే ఫిట్‌నెస్, ప్రదర్శనే ముఖ్యమన్న బీసీసీఐ అధ్యక్షుడు
- తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని స్పష్టీకరణ
- గిల్‌కు సీనియర్ల అనుభవం ఉపయోగపడుతుందన్న మన్హాస్
- బౌలింగ్ బాధ్యతల్లో బుమ్రా కీలకంగా మారగలడని వ్యాఖ్య
- ప్రపంచకప్ విజయానికి బౌలింగ్, ఫీల్డింగ్ కీలకమని కైఫ్ స్పష్టీకరణ



2027 వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? వయసు మీద పడుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు సీనియర్ల ఎంపికపై కొంతకాలంగా చర్చ సాగుతోంది. అయితే, వయసు ఒక్కటే ఆటగాడి ఎంపికకు ప్రాతిపదిక కాకూడదని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ స్పష్టం చేశారు. ఫిట్‌నెస్, ప్రదర్శనే కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

### ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం

ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా వ్యాఖ్యానించలేదని మన్హాస్ తెలిపారు. తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని చెప్పారు. అయితే, తన అభిప్రాయం ప్రకారం ఆటగాడి ఫిట్‌నెస్, మైదానంలో ప్రదర్శనే ఎంపికకు ప్రామాణికాలని స్పష్టం చేశారు. జట్టు కోసం ఆడుతూ విజయాలు అందించే సత్తా ఉంటే వయసును అడ్డంకిగా చూడకూడదని అభిప్రాయపడ్డారు.

### గిల్‌కు సీనియర్ల అండ

వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కోహ్లీ, రోహిత్, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా

వంటి ఆటగాళ్లు బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ బాధ్యతలను సమర్థంగా పంచుకోవడం జట్టుకు మేలు చేస్తుందని చెప్పారు. ఒత్తిడిలో కీలక సందర్భాల్లో సత్తా చాటిన ఆటగాళ్లు జట్టులో ఉండటం మంచి కలయిక అని అభిప్రాయపడ్డారు.

### బౌలింగ్, ఫీల్డింగే కీలకం: కైఫ్

మాజీ భారత బ్యాటర్ మహమ్మద్ కైఫ్ సైతం ప్రపంచకప్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో పిచ్‌లు గతంతో పోలిస్తే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం నాణ్యతే విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. కోహ్లీ, రోహిత్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# ఆస్ట్రేలియా చేతిలో సౌతాఫ్రికా ఓటమి.. WTC ఫైనల్ రేసులో భారత్‌కు కలిసొచ్చే అంశాలివే!

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. డర్బన్ వేదికగా కింగ్స్‌మీడ్ మైదానంలో (2026 అక్టోబర్ 13, మంగళవారం) ముగిసిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. మాట్ రెన్‌షా సెంచరీతో పాటు హాఫ్ సెంచరీతో అదరగొట్టగా.. స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఏకంగా 6 వికెట్ల హాల్‌తో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC 2025-27) పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది.

### ఆస్ట్రేలియా విజయం భారత్‌కు కలిసొచ్చేనా?:

డర్బన్ టెస్టులో సౌతాఫ్రికా ఓటమితో టీమిండియా శిబిరంలో కొంత ఊరట లభించింది. ప్రొటీస్ జట్టు ఓడిపోవడంతో వారి విజయాల శాతం (PCT) దెబ్బతిని 60 శాతానికి పడిపోయింది. సొంతగడ్డపై ప్రోటీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయంతో భారత్ కష్టాల్లో పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఔజ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియాకు ప్రతీ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. చిన్న పొరపాటు జరిగినా ఫైనల్ వెళ్లే అవకాశాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఆడే నెక్స్ట్ మ్యాచ్‌లు:



ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా ఇంకా 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

### న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో స్వదేశంలో 5 టెస్టులు

కొలంబోలో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న శుభ్?మన్ గిల్ నేతృత్వంలోని భారత్.. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టాలి.. ఒకవేళ ఇండియా తన తదుపరి సిరీస్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలు సాధిస్తే.. డైరెక్టుగా టాప్-2లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా: ప్యాట్ కమ్మిన్స్ సేన 11 మ్యాచ్‌లలో 108 పాయింట్లతో, 81.82 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

న్యూజిలాండ్: 72.22 శాతంతో రెండో స్థానంలో ఉంది.

భారత్: ప్రస్తుతం 51.52 శాతంతో ఐదో స్థానంలో ఉంది.

సౌతాఫ్రికా తాజా ఓటమితో 60 శాతానికి పడిపోయింది. సౌతాఫ్రికాకు ఆస్ట్రేలియాతో మరో 2 టెస్టులు, అలాగే బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. బంగ్లాదేశ్ కూడా రేసులో ఉండటంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా మారింది.

# ఉప్పల్‌లో ఇక ఫ్లాట్ పిచ్ కాదు: విండీస్‌ను ఢీ కొట్టేందుకు బిగ్ ప్లాన్: తిలక్ వర్మ కామెంట్స్ వైరల్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్) వేదికగా వెస్టిండీస్‌తో రేపు (అక్టోబర్ 14, 2026, బుధవారం) జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్, లోకల్ బాయ్ తిలక్ వర్మ (౧ఱశ్రీఖని ఋతీఋ) విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడటం, పిచ్ పరిస్థితులు, తన బ్యాటింగ్ స్థానం, మూడో టీ20లో జరిగిన విచిత్రమైన రనౌట్ ఘటనపై తిలక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.

### పిచ్ ఎలా స్పందిస్తుందో చూడాలి:

ఉప్పల్ గ్రౌండ్‌లో సాధారణంగా ఫ్లాట్ వికెట్ ఉంటుందని, అయితే ఈసారి పిచ్ స్వభావాన్ని మార్చారని ప్రచారం జరుగుతోందని తిలక్ వర్మ తెలిపాడు. కానీ ఈసారి పిచ్‌లో మార్పులు చేశామని చెబుతున్నారు. రేపటి మ్యాచ్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఎంతో అగ్రెసివ్‌గా ఆడుతున్నాం.. నాకు, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఎన్నో



(ఐపీఎల్ సన్‌రైజర్స్ అనుభవం) మ్యాచుల ఆడాం.. ఇది ఖచ్చితంగా మా టీమ్‌కు చాలా ప్లస్ అవుతుందని స్పష్టం చేశాడు.

### ఆ స్థానంలో బ్యాటింగ్ చేయాలని ఉంది:

తన బ్యాటింగ్ పొజిషన్ గురించి తిలక్ వర్మ మరోసారి క్లారిటీ ఇచ్చాడు. నాకు వ్యక్తిగతంగా నెంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం.. కానీ ప్రస్తుతం జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో నా అవసరం ఉంది. అందుకే టీమ్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నాను అని తెలిపాడు.

### మూడో టీ20లో దురదృష్టకర రనౌట్:

ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో తాను రనౌట్ అయిన తీరుపై తిలక్ వర్మ స్పందిస్తూ.. గత మ్యాచ్‌లో నేను అలా రనౌట్ అవ్వడం నిజంగా దురదృష్టకరం. నేను కొట్టిన షాట్ బౌండరీకి వెళ్లిపోయిందని అనుకున్నాను.. మైదానంలో ఉన్న హోర్డింగ్ ఫ్లాష్ కావడం వల్ల బాల్ ఫోర్ వెళ్ళిందేమో అని పొరబడ్డాను అని విచారం వ్యక్తం చేశాడు. ఈ అనుభవం నుంచి ఒక పాఠం నేర్చుకున్నాను. ఇక నుంచి ఆన్-ఫీల్డ్ అంపైర్ అధికారికంగా ఫోర్ (ఖీశీబతీ) సిగ్నల్ ఇచ్చే వరకు రన్ తీస్తూనే ఉంటాను అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

### వెస్టిండీస్‌తో పోరుపై పర్ఫెక్ట్ ప్లానింగ్:

ప్రత్యర్థి వెస్టిండీస్ జట్టు ప్రమాదకరమైనదని తిలక్ వర్మ వ్యాఖ్యానించాడు. టీ20 క్రికెట్‌లో విండీస్ చాలా బలమైన జట్టు.. వారి టీమ్‌లో చివరి ప్లేయర్ వరకు హార్డ్ హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉంది.. కాబట్టి కరేబియన్ జట్టుని తక్కువ అంచనా వేయకుండా పర్ఫెక్ట్ ప్లాన్‌తో మైదానంలోకి




# తెలుగు ఇండస్ట్రీ లో ఈ జనరేషన్ 'టార్చ్ బేరర్లు వీళ్లే?



తెలుగు సినిమా ఇండస్ట్రీ కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది. సినిమాలను తీయడం ఒక ఆర్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా విజువలైజ్ చేసి విజయం సాధించిన దర్శకుడికి దక్కే గౌరవం ప్రత్యేకమైనది. ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడిని అనుకరిస్తూ కొంతమంది డైరెక్టర్స్ అదే బాటలో నడుస్తుంటారు. ఒక రంగంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రెష్ థాట్ ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళని 'టార్చ్ బేరర్' అంటారు...'అరవింద సమేత' మూవీలో చెప్పినట్టుగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలుకు ఆలోచనలు మారుతుంటాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలకు ఒకసారి సినిమాలు తీసే దర్శకుల ఆలోచన శైలి మారుతుంది. అలాగే సినిమాలు చూసే ప్రేక్షకుడి దృష్టి మారుతుంది. డిఫరెంట్ సబ్జెక్టులతో వచ్చే మూవీస్ ని ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ జనరేషన్ లో తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లే దర్శకులలో ముగ్గురుని 'టార్చ్ బేరర్లు' గా చెప్పుకోవచ్చు వాళ్ళెవరంటే.

### రాజమౌళి

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ఎమోషనల్ సన్నివేశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరక్కించడం లో రాజమౌళి సిద్ధహస్తుడు. విఎఫ్ఎక్స్ కి ప్రాధాన్యమున్న సినిమాలను తీయడం మనవల్ల కాదని భ్రమ పడిన వాళ్లందరికీ షాకిస్తూ హాలీవుడ్ ఇండస్ట్రీని మెప్పించేలా సినిమాలను తీసి సక్సెస్ లను సాధించాడు. సినిమా సినిమాకు తన పరిధిని విస్తరించుకుంటూ ప్రస్తుతం పాన్ వరల్డ్ స్థాయికి చేరుకున్నాడు. ఒకప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని పక్క ఇండస్ట్రీ వాళ్లే పట్టించుకునే వారు కాదు. అలాంటిది ఇప్పుడు ప్రపంచ స్థాయి దర్శకులు సైతం మన గురించి మాట్లాడుకుంటున్నారు అంటే అది రాజమౌళి వల్లే సాధ్యమైంది...

### సుకుమార్

మూస ధోరణిలో వెళ్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి డిఫరెంట్ కథలను ట్రై చేసి, ప్రేక్షకుడి దృష్టి మార్చేసిన దర్శకుడు సుకుమార్...ఆడియన్స్ అభిరుచి కి అనుగుణంగా సినిమాలను చేస్తూ, కథల విషయంలో చాలా కేర్ తీసుకొని, స్క్రీన్ ప్లే ని అత్యుత్తమంగా ప్రజెంట్ చేశాడు. సుకుమార్ చేసిన ప్రయోగాలు కొన్ని విఫలమై ఉండొచ్చు. కానీ సినిమాను మాత్రం కొత్తగా ప్రజెంట్ చేయడంలో ఆయన ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు...

### సందీప్ రెడ్డి వంగ

'అర్జున్ రెడ్డి' సినిమాతో ప్రేక్షకుడి ఆలోచన ధోరణిని మార్చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... బోల్డ్ కంటెంట్ తో సినిమాని చేసి నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ను సాధించవచ్చని ప్రూవ్ చేశాడు... సినిమా మ్యూజిక్, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ ను కొత్తగా ప్రజెంట్ చేసిన దర్శకుడు సందీప్... అర్జున్ రెడ్డి, అనిమల్ రెండు సినిమాలతో ప్రేక్షకుల దృష్టి కోణాన్ని మార్చేశాడు. హీరో అంటే రాముడు మంచి బాలుడు గా ఉండాలని అలా ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మే వాళ్ల నమ్మకాన్ని పటాపంచలు చేశాడు. హీరో అంటే సాధారణ మనిషి మాత్రమే. ఆయనలో పాజిటివ్ లతో పాటు నెగెటివిటీస్ కూడా ఉంటాయని చూపించాడు. అందుకే సందీప్ సైతం టార్చ్ బేరర్ గా నిలిచాడు...

ఈ ముగ్గురు దర్శకులు హిట్ సినిమాలను ఇస్తూనే తర్వాతి తరంలో వచ్చే మేకర్స్ కి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకే వీళ్లు నిజమైన 'టార్చ్ బేరర్లు' అయ్యారు...

